

# ద్రౌపదీ వస్త్రాపహరణము

## మహత్తర పౌరాణిక ప్రథమచిత్రము

పాటలు—పద్యములు

సరస్వతీటాకీస్, లిమిటెడ్, బెజవాడ

కొల్హాపూర్ మహారాజావారి, కొల్హాపూర్ సినిటోన్ కంపెనీలో
బ్రిటిష్ ఎకౌస్టిక్ ఫొటోఫోను యంత్రముపై
తయారుచేయబడినది.

మల్లాది అచ్యుతరామశాస్త్రి గారి
ద్రౌపదీ వస్త్రాపహరణ నాటకానువాదము.

1936

సర్వస్వామ్యములు సరస్వతీ టాకీస్ లిమిటెడ్ వారివి,

[illegible]



[illegible]

[illegible]

Saraswathi Talkies Ltd., Bezwada

PRESENTS

# DROUPADI VASTRAPAHARANAM



(IN TELUGU)

# ద్రౌపదీ వస్త్రాపహరణము

శ్రీ కన్యకా ప్రెస్, బెజవాడ—50,000.—2—1936.

## SYNOPSIS

# (Droupadi Vastrapaharanam).

Krishna and Satya are spending a happy time in their pleasure garden. Arjuna arrives at Dwaraka and invites him for Dharmaja's Rajasuya Yagna. Satya also desires to accompany him and requests Krishna to take her to Indraprasta.

Sisupala in a drunken mood tries to molest the kidnapped Yadava ladies to wreak vengeance on Krishna for the elopement of Rukmini. Narada, who arrives there at that juncture, forbids seducing the helpless women and gets their release by hinting that a fine opportunity is shortly to occur to defy his antoganist Krishna in Rajasuya Yagna, where Dharmaja offers Agrapuja to him. Hearing the happy news Sisupala merges in mirth.

Krishna is cordially received by the Pandavas and Droupadi and after performing Padapuja, Dharmaja solicites his hearty co-operation for the safe conduct of Rajasuya Yagna, which he desires to perform to elevate the suffering soules of his ancestors to heaven. Krishna appreciating his desire, promises him his best assistance.

Nakula at the commands of Dharmaja goes to Hastinapur and invites Kauravas for the Yagna.

Droupadi and Satya are observing the decorations of Chitrasala in Maya Sabha, in a jovial mood. In the course of their conversation, Satya innocently explains her incessant pangs of seperation from her husband, and requests her to suggest some Medicine, Mantram or Thantram, which Droupadi administered to win the love of her five husbands. Droupadi calmly checks her, instructing her that chaste Pathibhakthi and sincere devotion alone can achieve the love of a husband. Krishna humiliates Satya's pride by a practical demonstration, the differance between external filial affection and the eternal devotion, through Droupadi.

2. All the kings of Bharatha varsha arrived at Indraprast for the Rajasuya Yagna.



3. After performing the Yagna, Dharmaja in accordance with the advises of Bhishma and Narada, goes to offer Agra Puja to Paramathma (Lord Sree Krishna). Sisupala contradicting the superiority of Krishna deleberately accuses him before the assembly of Kshatriya Princes. Krishna, conscious of the lapse of time for pardoning Sisupala's hundred faults, severes his head with Sudarsana, after explaining his atrocious misdeeds and the reason of his patient toleration all the while. The light in Sisupala joins Paramathma.

Duryodhana is very much prejudiced at the unestimable reputation achieved by Pandavas, and for the possession of the mysterious Maya Sabha. His malice is enhanced when he enters into it and by accident strikes his head against the wall and again when he falls into the water, which appears to him as ground. Bhima's mockery together with Droupadi's laughter fanned the infuriating fire of Duryodhan's averice.

To get through safely the predictions of Vyasa, Viz, that Dharmaja has to face and endure calamities for a period of thirteen years and the ultimate distruction of Kshatriya families, Dharmaja takes an oath to observe "SARVA SAHISHNUTHA YOGAM"

Duryodhana having returned to his capital filled with envy and malice, spends restless nights, deeply contemplating over the problem of degrading Pandavas to the extent of slavery, he, conspiring with his uncle Sakuni, determins to ruin Pandavas. Accordingly he obtains his father's acceptance to get Pandavas to Hastinapur.

Dhrutharastra having failed to dissuade his son, and unable to overcome the ties of affections, orders Vidura to go and get Pandavas on the Veil of an entrance ceremony. Vidura's arguments detesting Dyutha, and his predictions about the ruin of Kaurava families, as a consequence of Duryodhana's evil enterprise are all frustrated.

Troubles begin to harras Droupadi incessantly in the shape of terrible dreams and evil omens. She is feeling very anxious deeply contemplating over the impending calamities.

Despise the objections put forth by his brothers and Droupadi's entreaties dissuading him from accepting Dyutham, Dharmaja, on the strength of Kshatra Dharma, accepts Vidura Sandesam.

The sympathisers of Pandavas are very eager to stop ambling and try their mite to stop Dyutha, but meets contradictory results, like the cry in the wilderness.

Krishna, conscious of the mishaps to his Bhakthas, waits testing them till the last cry attracts his attention to protect them. Lust of wealth beauty or dignity could not move his mind. The actual sufferings of his Bhakthas are his reflections. To demonstrate it to the world through Pandavas he begins to play chess with Satya, while Pandavas accept for Dyutha with Sakuni, he being the representative of Duryodhan. Whatever Dharmaja has to lose in Dyutha, Krishna predicts by his loss of wealth, Dwaraka, Himself, and Rukmini. Like wise Dharmaja also loses his Wealth, Mayasabha and kingdom, his brothers, himself and Droupadi in the successive bets.

Now that Pandavas are reduced to slavery, Duryodhana orders his brother to go and drag Droupadi by hair, pulling her to his presence. Her appeals to decide justice for the merciless brutal act of Dussasan, proved futile. Vikarna's arguments contradicting the behaviour of Dussasan and Duryodhan are well checked by Karna. Bhima, though captivated by Dharmaja's oath, unable to endure the atrocities of Kauravas, swears to kill both of them in battle. Bhishma, unwilling to face the final catastrophy to which Droupadi will become a victim, leaves the Sabha in a melancholy mood, followed by Drona, Vidura, Kripa, and Aswatthama.

Duryodhana observing the grey hairs departing, gets, annoyed at the threats of Bhima and Drowpadi, and finaly commands his brother Dussasan to make her naked. Droupadi, knowing that the situation has reached its zenith, appeals for protection to PARAMATHAMA LORD SREE KRISHNA. Dussasan begins to pull her saries. Sudarsana appears and shields her, supplying innumerable saries. Dussasan, observing the supplemental saries protecting her waked portion of the body gets tired and finally, receiving shocks from Sudarsan falls down on the heaps of cloths pulled. Then Lord Sri Krishna appears before her and showers his blessings upon Droupadi while she, in veneration ows to him with a cheerful heart.

Om Santhih Santhih.

# బెజవాడ సరస్వతీ టాకీస్ లిమిటెడ్ వారి

# ప్రశంసా రత్నములు.

ప్రియతరభారతీయపృథివీభరనాట్యలతాంగి కాలదు
ర్ణయవశతన్ గృశించుతరుణమ్మున నీవు సరస్వతీమనో
మయధనధారలన్ బెనిచి మాన్యుడ వైతివి పారుపల్లి శే
షయరుచిరాభిధేయ విలసద్వినయా సదయా మహాశయా!

ఏ సుముహూర్తమందు దలపెట్టితివో బహులోకకీర్తిశో
భా సముపేతమై పరగు భారతసత్ప్రతిమాభివృద్ధివి
ద్యాసములైన యెల్లనటకాగ్రణులున్ గలయట్టి ద్రౌపదీ
భాసురచిత్ర మద్దె భువి బ్రాకెడు నో కురుకూరి సుబ్బరా
యా! సుసరస్వతీప్రవచనాఖ్యసమాజశుభంకరోదయా!

అరయన్ బ్రథమంబునన్ దెలుగుప్రహ్లాదాఖ్యటాకీని సు
స్థిరసర్వాంగసుందరప్రతిమగా జిత్రించి ధీమంతుభా
గ్యరతిన్ గీర్తిని గొన్నవారు మన హెచ్. యం. రెడ్డిగారంచు ప
ల్వురు పేర్కొంద్రు తదగ్రశక్తులుగ నాలోకింతు నే నియ్యెడన్.

జలధిప్రాయగభీరభావగత నిస్తంద్రాగ్నిభృద్భాడబో
జ్జ్వలితావేశపురస్కృతార్థిగణవాచస్ఫూర్తి సీనోరియా
కలనన్ దేలినపండితుం డగుచు దా గానట్లు వర్తించు నా
విలసచ్ఛాంతిపథానువర్తియగు హెచ్. వీ. బాబు గీర్తించెదన్.

కొల్హాపూర్,
9—1—36.

పసుమర్తి యజ్ఞనారాయణశాస్త్రి

వెలువడినవి !　　నవీన పద్ధతులు !!　　నూతన ప్రచురణములు !!

బాలుర కత్యంతోపయుక్తమగునటుల ప్రచురింపఁబడిన
నవీన స్కూలు పుస్తకములు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| బాలసరస్వతీవాచకము | I | వ | తరగతి | వెల | 0-3-0 |
| బాలసరస్వతీవాచకము | II | వ | తరగతి | ,, | 0-3-0 |
| బాలసరస్వతీవాచకము | III | వ | తరగతి | ,, | 0-4-0 |
| బాలసరస్వతీవాచకము | IV | వ | తరగతి | ,, | 0-5-0 |
| బాలసరస్వతీవాచకము | V | వ | తరగతి | ,, | 0-6-0 |
| బాలసరస్వతీ నీతిమార్గదర్శిని | I | వ | భాగము | 4వ తరగతి | 0-4-0 |
| బాలసరస్వతీ నీతిమార్గదర్శిని | II | వ | భాగము | 5వ తరగతి | 0-5-0 |
| హిందూదేశచరిత్రము | I | వ | భాగము | 4వ తరగతి | 0-4-0 |
| హిందూదేశచరిత్రము | II | వ | భాగము | 5వ తరగతి | 0-6-0 |
| బాలసరస్వతీవ్యాకరణము | I | వ | భాగము | I ఫారం | 0-4-0 |
| బాలసరస్వతీవ్యాకరణము | II | వ | భాగము | II ఫారం | 0-4-0 |
| బాలసరస్వతీ వ్యాకరణము | III | వ | భాగము | III ఫారం | 0-5-0 |
| కర్నూలుతాలూకా భూగోళము | | | | 3-4 తరగతులకు | 0-3-6 |
| కర్నూలు జిల్లాభూగోళము | | | | 4 తరగతికి | 0-6-0 |
| బాలసరస్వతీ ప్రాక్టికల్ ఇంగ్లీషుప్రైమరు | | | | | 0-6-0 |

# బాలసరస్వతీ
# ఆంగ్లోతెనుగుప్రైమర్

BY A. Eswaraiah Chetty, Kalyandurg.

2, 3, 4 తరగతులకు రావలసిన ఇంగ్లీషు 32 దినములలో స్వయముగా నేర్చుకొనవచ్చును. అందమైన 120 బొమ్మలుకలిగి 320 ఇంగ్లీషు పదములతో 32 పాఠములు సంభాషణరూపమున వ్రాయబడినవి. చివరనుండు Vocabulary (శబ్దసంగ్రహము) సహాయమున ఇంగ్లీషుపదముల ఉచ్చారణయు, అర్థము తెలుసుకొనవచ్చును. వేయేల? అనేకుల మెప్పుబడసినది. వెల 0-4-0

N. B:-ఇవిగాక మావద్ద అన్నివిధములైన ఇంగ్లీషు, తెనుగు, అరవము, హిందీ పుస్తకములు దొరుకును.

టి.బాలనాగయ్యశెట్టి.
బాలసరస్వతీ బుక్ డిపో,
హాస్పిటల్‌రోడ్. కర్నూలు.


# దర్శక వర్గము

సూపర్ వైజింగ్ డైరక్టర్ :
హెచ్. యమ్. రెడ్డి

దర్శకకార్యసహాయుడు :
తంగిరాల హనుమంతరావు

సినేరియా అండ్ డైరెక్షన్ :
హెచ్. వి. బాబు

ఎడిటరు :
బాబూరావుభడోర్కర్

సౌండ్ రికార్డిస్టు :
ఎ. జి. వైలర్

ఛాయాపటనిపుణులు :
యస్. పి. సింధే

ఆర్టుడైరక్టర్ :
యస్. వి. రామారావు,
శంకరరావు

మ్యూజికల్ డైరక్టర్ :
జి. మాధవటాంబే

సినేరియా అనువాదకులు, పాటలు, క్రొత్త పద్యములు :
వసుమర్తి యజ్ఞనారాయణశాస్త్రిగారు

కృత్రిమములు చూచి మోసపోకుడు

# అమృతాంజనము




నడుమునొప్పి, వాయువుపోట్లు, కీళ్లనొప్పులు,

దెబ్బలు, బెణుకులను మాన్పును.

అమృతాంజనం డిపో:

బొంబాయి, మద్రాసు, కలకత్తా.


## పాత్రధారులు

| | | |
|---|---|---|
| శ్రీకృష్ణుడు: | మిస్టర్. | సి. యస్. ఆర్. ఆంజనేయులు |
| ధర్మరాజు: | ” | చొప్పల్లి సూర్యనారాయణ భాగవతార్ |
| భీముడు: | ” | దొమ్మేటి సూర్యనారాయణ |
| అర్జునుడు: | ” | దొమ్మేటి సత్యనారాయణ |
| నకులుడు: | ” | బి. వి. ఆంజనేయులు |
| సహదేవుడు: | ” | కొచ్చెర్లకోట సత్యనారాయణ |
| ధృతరాష్ట్రుడు: | ” | కుంపట్ల సుబ్బారావు |
| దుర్యోధనుడు: | ” | యడవల్లి సూర్యనారాయణరావు |
| దుశ్శాసనుడు: | ” | లంక కృష్ణమూర్తి |
| కర్ణుడు: | ” | వెల్లంకి వెంకటేశ్వర్లు |
| శకుని: | ” | నెల్లూరు నాగరాజారావు |
| శిశుపాలుడు: | ” | వేమూరి గగ్గయ్య |
| భీష్ముడు: | ” | మద్దిపట్ల సూర్యనారాయణ |
| ద్రోణుడు: | ” | కృత్తివెంటి సుబ్బారావు |
| కృపాచార్యులు: | మాస్టర్ | మోహన్ |
| అశ్వత్థామ: | మిస్టర్ | కడారి నాగభూషణం |
| విదురుడు: | ” | ఆరణి సత్యనారాయణ |
| వికర్ణుడు: | ” | కోటిసూర్యం |
| నారదుడు: | ” | పి. సూరిబాబు |
| విదూషకుడు: | ” | యం. సి. రాఘవన్ |
| ద్రౌపది: | మిస్ | కన్నాంబ |
| సత్య: | ” | రామతిలకం |
| రుక్మిణి: | ” | నగరాజకుమారి |
| భానుమతి: | ” | శకుంతల |
| గాంధారి: | ” | నాగభూషణం |

ఇంకను మిస్ అనసూయ, మిస్ అలివేణి, మిస్ పద్మావతి, మిస్ సులోచన మొదలగువారీ చిత్రమునందు పాల్గొనిరి.

# ద్రౌపదీ వస్త్రాపహరణము

## కథాసంగ్రహము.

ప్రకృతిసౌందర్యాతిశయంబుల కలరారుచు ప్రమదావనంబున సత్యభామ కుసుమదామమును సిద్ధపరచుచుండుట. మాలికారమణీయ తకు ముదమొందు సత్యాదేవి మానసక్షేత్రంబున "సౌందర్యతమములైన రుక్మిణీకటాక్షవీక్షణములముందర ఆయన కిది యేపాటి?" యనుచు పరిచారిక సవతిమత్సరబీజంబుల వెదజల్లుట. చెలిపలుకులు ములుకులై నాట, విషాదసంజనిత వ్యాకులహృదయయై గత్యంతరము గానక సత్య పరితాపపడుట. ఆపె మనోగతభావనావేది యగు శ్రీకృష్ణపరమాత్మ యట కరుదెంచి తనప్రణయవాగమృతధారచే ఆపెకు వియోగసంజనితపరితాప తృష్ణను తీర్చుట. ఇంతలో విదూషకు డరుదెంచి అర్జునునిరాక నెఱింగించి సతీపతుల ప్రణయాలాపముల కంతరాయము గల్పించుట.

సత్యాకృష్ణులను పార్థుడు సందర్శించి "పితృహితమైన రాజసూయ మొనర్ప ధర్మజుడు భవత్సాహాయ్య మభిలషించుటచే గొంపోవచ్చితి" నని వచించుట. సత్య, వియోగపరితాపభరంబున కోర్వజాలనిసత్య, తన్నుగూడ వెంట గొంపొమ్మని నిజనాథుని ప్రార్థించుట.

మద్యపానరతుం డగు శిశుపాలుడు, బలాత్కరించి గొని తేబడిన యాదవాంగనల పవిత్రశీలముల భంగపాటొనర్ప యత్నించుచుండ, కలహభోజనుడగు నారదు డట కరుదెంచి "ధర్మజరాజసూయాధ్వరావసరమున శ్రీకృష్ణున కొసంగబోవు అగ్రపూజ నిరోధించి, నీబలవద్విరోధి నెదుర్కొను" మని కలహాంకుర మాశిశుపాలుని హృదయసీమను నాటి వెడలుట.



శ్రీకృష్ణు డింద్రప్రస్థమునకు సత్యాపార్థులతో రథారూఢుడై యరుదేర పరిచారికాగణంబుతో ద్రౌపది తనసోదరున కభ్యుత్థాన మొసంగుట. నిశ్చలపరిపూర్ణ భక్తిభావంబున ధర్మనందనుడు పరమాత్మకు పాదపూజార్చనల నర్పించి రాజసూయాధ్వర నిర్వహణకుతూహలాయత్తచిత్తమును వ్యక్తీకరింప నాతని యభిమతమును శ్రీకృష్ణుడు శ్లాఘించుట.

విదురునివలన పాండవాగ్రజు డొనర్పబోవు రాజసూయాధ్వర వృత్తాంత మెఱింగి దుర్యోధనాదు లసూయావేశపరవశు లగుట. సోదరాజ్ఞానుసారంబున నకులుడు హస్తిపురంబున కేగి రాజసూయమున కెల్లర నాహ్వానించుట.

ద్రౌపదీసత్యభామ లిర్వురును మయసభాచిత్రముల వీక్షించుచు పరస్పర పరిహాసోక్తుల వినోదముగ ప్రొద్దుపుచ్చుచుండుట. సత్య, పతివశీకరణ మణిమంత్రౌషధము లుపదేశింపు మని ద్రౌపదిని వేడుట. సత్యబేలతనంబునకు పాంచాలి జాలిజెంది "అకలంకాత్మైక భక్తిప్రణయములతో సలుపు పతిపూజయే సతి కిహపరసాధన" మని తెలుపుట.

వారిసంభాషణల గుర్తెఱింగిన శ్రీకృష్ణుడు సత్యాదేవిగర్వ మడంపనెంచి భక్తులు సమర్పించిన చెఱకు నములుచు అట కరుదెంచుట. సత్య తన నాథుని బాల్యచేష్టలకు సగర్వముగ గేలిచేయుట. విపన్నరక్షణమున హృదయాంతర్గత నిశ్చలభక్తితత్త్వము విలువగలపదార్థములనేని పాటింపదనియును, బాహ్యాడంబరప్రణయమునకును నిరాడంబర మానసాంతర్గత భక్తితత్త్వమునకు తారతమ్యమును సత్యకు ద్రౌపదీకృత్యముచే వ్యక్తీకరించి భక్తిప్రబోధ ముద్దీపింపజేయుట.

భారతవర్షమందు సేతుహిమాచలపర్యంతమున గల నిఖిలరాజన్యచూడామణులు పారితోషికములతో ఇంద్రప్రస్థమునకు రాజసూయాధ్వరమున కరుదెంచుట.

మనియు శకునిదుస్తంత్రములకు దుర్యోధనుడు వశుడై కపటద్యూత వ్యాపార మాయావాగురాబద్ధుడై స్వకులగౌరవవినాశనమునకై యత్నించుచుండెననియు ఆత్మబంధువినాశన హేతుభూతం బగుద్యూత వ్యాపారమున కేల కడంగెద వనియు హెచ్చరింప నయ్యది యరణ్య రోదనముభాతి పరిణమించుట. విధి లేక రాజాజ్ఞ ననుసరించి వ్యాకుల భావంబున ఇంద్రప్రస్థమున కేగి విదురుడు పాండవుల కాసందేశ మెఱింగించుట.

సోదరానభిమతంబును ద్రౌపదీ దుస్స్వప్నదీనాలాపంబులను నాలకించి పిత్రాజ్ఞోల్లంఘన మొనర్ప నేరక రానున్నకష్టసముదాయ ముల నెఱింగియు సర్వసహిష్ణుతాయోగబద్ధుడై క్షాత్రధర్మానుసారం బుగ సుహృద్ద్యూతాహ్వానమునకు సమ్మతించి సతీసోదరులతో హస్తి పురి కరుదెంచుట.

తనసంకల్పస్వరూపమే భక్తు లనుభవించు విపత్పరంపర లనియు సృష్టిస్థితిలయకారణభూతు డయ్యు కానట్లు గోచరింతు ననియు భక్తు లను కష్టముల పాల్జేసి పరీక్షించుదనుక భక్తరక్షణమునకు గడంగ తత్తర నొంద ననియు కృష్ణపరమాత్మ లోకమునకు పాండవులద్వారా వ్యక్తీకరింప సంకల్పించి సంభవింపనున్న పాండవవిపత్సూచకముగ ద్వారకానగరంబున సత్యభామతో చదరంగమాడ నుద్యుక్తు డగుట.

హస్తిపురంబున పాండవాగ్రజుడు, దుర్యోధనప్రతినిధి యగు శకునితో ద్యూతక్రీడ కనుమతించుట. భీష్మద్రోణవిదురాదులచే "సాధు సజ్జనసంతాపం కి మాశ్చర్యం కులక్షయం" బను భవిష్యత్ఫలంబుల వినియు నిజసుతుని కుహనాద్యూతవ్యామోహవిముఖునిగ నొనర్పజాలక ధృతరాష్ట్రుడు మిన్నకుండుట.

గాంధారియంతఃపురమున ద్రౌపది జూద మెట్టి బన్నముల పా ల్సేయునో యని నిరంతరహృదయసంక్షోభంబున కాలవాలమై నిర్వేద పడుచుండుట.



అనర్థదాయకమగు నీపణక్రీడ వలదని రుక్మిణి ప్రార్థించినను సర కుసేయక పరమాత్మ చదరంగ మాడి, తనయైశ్వర్యమును ద్వారకను తన్ను పట్టమహిషి రుక్మిణిని పణముగ నిడి సత్యకు నోటువడుట.

ద్వారకలో పరమాత్మ యోడినరీతినే, నిఖిలసోదరపరివారితు డయ్యు దుర్ఘటదురోదర పణక్రీడాపరవశుడై యుధిష్ఠిరుండును సకల సంపదలను సమస్తధరణీసామ్రాజ్యంబును సోదరులను తన్ను ద్రౌపదిని శకునికుహనాద్యూతమున ధార్తరాష్ట్రులకు నోడిపోవుట.

ప్రాతిగామివలన దుర్యోధను డంపినసందేశ మాలకించి ద్రౌపది "ద్యూతమున ధర్మజుండు తన్నోడి నన్నోడెనో, నన్నోడి తన్నోడెనో" యను సమస్యతీరుదనుక సభకు రప్పింప మీరాజున కధికారము లేదని ప్రత్యుత్తర మొసంగి సభ కేగ నిరాకరించుట.

రాజతిరస్కారిణి యగు దాసిద్రౌపదిని జుట్టుపట్టి యీడ్చుకొని రమ్మని దుర్యోధను డాగ్రహావేశపరవశస్వాంతుడై దుష్కృతపు డగు దుశ్శాసనుని శాసించుట. అతడు పాషాణసదృశహృదయుడై పరసతీత్వ మాలోచింపక ద్రౌపదిశిరోజముల స్పృశించి సభామధ్యమున కీడ్చుకొని వచ్చుట. తనయర్ధాంగిని పతివ్రతను నృపకులపాంసనుం డొకడు తలపట్టి యీడ్చునవమానకృత్యమును జూచి భీముడు సహింపజాలక దండతాడిత భుజంగంబుకరణి క్రోధోద్రిక్తనేత్రద్వయుండై అగ్రజాజ్ఞాబంధముల పెకల్చుకొని "రణరంగమున ద్రౌపదీకేశాంబరాకర్షణమహాపాతకిం బట్టి హృదయకవాటనిర్భేదనం బొనర్చి తద్విపులవక్షశ్శైలరక్తౌఘనిర్ఝర ముర్వీపతిసమక్షంబుననే ఆస్వాదింతు" నని శపథ మూనుట.

సభ కీడ్వబడినసతి ఆర్తయై సభాసదుల గాంచి అవిచారపరుండై సౌబలేయుండు, సంఘటించిన యవమానకృత్యమునకు నిష్కృతి గలదా యని ధర్మనిర్ణయమును గోరుట. సభ్యులమౌనమును గాంచి యన్యాయ శ్రవణవికర్ణుండైన వికర్ణుండు 'తా నోడినవెనుక నోడబడిన ఈపాండవ

ధర్మపత్ని 'దాసి కానేర' దనియు ఏకవస్త్ర యగు రాణివాసంపుబతివ్రత నిట్లు గొనివచ్చుట అధర్మ మనియు నిర్భీతచిత్తుడై వచింప కర్ణదుశ్శాసనులు దుష్ప్రౌఢాంధకారంబున నిందాగర్భితవాక్యములచే నాతని ధర్మనిర్ణయమును నిరసించుట.

మాయాద్యూత సమాగతద్రవిణమదాంధకారుడై సాధ్వీపరాభవావలోకనకుతూహలుడై ద్రౌపదిని తన యూరుప్రదేశమున నాసీన యగుమని దుర్యోధను డంకస్ఫాలన మొనర్చుట. అయ్యది గాంచిన భీముడు రౌద్రరసప్రవాహమున కధీనుడై "న్యాయసభను అధముకుల సంజాతప్రబోధంబున రాజశబ్దమాత్రాంధీభూతచేతస్కుడై పాండవపట్టమహిషిని తనతొడపై గూర్చుండుమని కనుగీటిన యాదుర్మదాంధుని యుత్సంగమును గదాఘాతంబున జీల్కలుగ నొనర్తునని ప్రతిజ్ఞ బూనుట. పరిపంథిజనప్రలాపంబులకు భీరస్వాంతుడు గాక, విచారసాగరనిమగ్న హృదయులై సభాశిరోగాములైన భీష్మద్రోణవిదురాదుల గాంచి నగుచు పతివ్రతశాపవాక్కుల కలజడి వహింపక "పంచభర్తృగతను విగతవస్త్రగ జేయ దుర్యోధను డాజ్ఞ యిడుట.

మానసంరక్షణోద్యుక్త యగు ద్రౌపది తననాథులు ధర్మబద్ధులగుట నెరింగి భక్తిపురస్సరంబుగ ఆర్తత్రాణపరాయణుండును అనాథజనశరణ్యుండును లీలామానుషవిగ్రహుండు నగు శ్రీ కృష్ణపరమాత్మను ప్రార్థింప మనోభావంబున శ్రీ కృష్ణుడు తద్ద్రౌపదీవస్త్రాపహరణ ప్రయత్నమును తనమనోవీథిని గాంచి 'పరిత్రాణాయ సాధూనాం' అను రీతి శ్రీకృష్ణుడు "అక్షయమగు" గాక యని సంకల్పించుట. దుశ్శాసనుండు ద్రౌపది చేలములను లాగుచుండుట. అంత వియన్మార్గంబున సుదర్శన మరుదెంచి, యక్షయమగు వలువల ప్రసాదించి ద్రౌపదీమాన సంరక్షణం బొనర్చుట. దుశ్శాసనుండు సుదర్శనజ్వాలల కోహటించి నిలువజాలక, మూర్ఛనందుట. శ్రీ కృష్ణపరమాత్మ ప్రసన్నుడగుట. ఎల్లరు శ్రీ కృష్ణునకు జయహారతు లొసంగుట.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.



శ్రీ కృష్ణ ద్రౌపదీ మానసంరక్షణము.



దుశ్శాసనుడు ద్రౌపది చీరెలొలుచుట.

# ద్రౌపదీ వస్త్రాపహరణము

## పాటలు—పద్యములు.

### ప్రార్థన.

తిలకామోద్ - ఏకతాళం.

శ్రీరంగా - మోహనా - చక్రధరా
గిరి - ధర - వర - గుణ - పావనతరా
ప్రణయ సాగర ॥శ్రీరంగా॥
నిగమ - నీరజ - నిలయభృంగ
ఖల - జన - దళనా - ఘనరంగ
సారస్వతిసంఘా - శుభకర ॥ శ్రీరంగా ॥

### 2 సత్య.

ఝంఝూటి - దాద్రా.

రే - సాధువసంతా - ముదితవనలతాంత ॥ రే॥
ఫలభరభూజా - ప్రణదకోకిలాజా
విలసిత శుకరాజ ॥ రే॥
మధురసుగంధా - మాలతీలలామ
పరమప్రణయధామ ॥ రే ॥

## 3 శ్రీకృష్ణుడు.

కాఫీజిల్లా - త్రితాల్.

ఏల యీ - లీల - బాళి - దేలా ॥ఏల॥
చెలియ చెలోక్తులకా - ఈ యలుకా ॥ఏల॥
ప్రేమధన మనీ - ప్రేమతో రాగా
ఏమొ - ఊయని - చనె దేల బాల ॥ఏల॥
దోసమే సఖి - దాసుడ గానా
రోస మేలా సం - తోస మీయ ॥ఏల॥

## 4 సత్య.

ఉ. నీ సుకుమారసుందర వినీలతనూలతికాంతరస్థిరా
వాసముకల్మియున్, ప్రణయవాగమృతాధృత వేణునాదవి
న్యాసముచెల్మియున్, భవదనన్యసుధాధరస క్తమానసో
ల్లాసముబల్మియున్ విడువ నోపుదునే క్షణమేని మాధవా!

## 5 యాదవాంగన.

ఉ. యాదవపుణ్యభామినులయందు కరంబు చలంబు బూని యీ
మాదిరి కాలు లాడెదవు; మానవతుల్ కురిపించు కంటినీ
రో దనుజాధమా! నిను మదోద్ధతు ముంపకపోదు దుష్టకం
సాది సురారులట్టులు, మురాంతకు డొంపకపోదు దుర్మతీ.

## 6 శిశుపాలుడు.

ఉ. వారిధులన్ గలంతు, సురవర్గముత్రుళ్ళడగింతు, నాద్యహీం
ద్రోరుఫణాగ్ర సంస్థితమహోగ్రమణిన్ బెకలింతు, లోకకం
టీరవనామకారికుల నిస్తులతేజములన్ హరింతు, కం
సారి యనంగ నెంత ప్రళయాంతకుడైన నుఱుమాడకుందునే.



## 7 నారదుడు.

మాండ్ జిల్లా - ధమాళి.

మురళీధర - వరగోపకిశోరా
గురుప్రణయభాసుర - జనతా ॥మురళి॥
పరిపూజిత - అమరవందితాభీర
మునిహృదయభావితఘనతా ॥మురళి॥
ప్రణుతభక్తబంధుర - స్వాంతసదన
మందహాసపద్మానన
అమలాదర - సుమనోహర - హరి
అరిదళనభీకర - యోజనా ॥మురళి॥

## 8 జయహారతిగానము.

ఆనందజయహారతి - యదుకులగిరిధారి నీకు
వరపాండవభరణతరణ - భక్తావనపారీణా ॥ఆనంద॥
మునిహృదయా - మురళికృష్ణ
ఘనభవపరిహారి - కృష్ణ
జ్ఞానజనోద్ధారికృష్ణ - మానేతా శ్రీకృష్ణ ॥ఆనంద॥

## 9 శ్రీకృష్ణుడు.

ఉ. ధన్యతరాగమోదితహితప్రదు డాగురుధౌమ్యు, డాహవా
నన్యపరాక్రమక్రము లనన్ బురడింతురు త్వద్భటాళి, రా
జన్యకిరీటరత్నమయచారురుచిప్రచురాంఘ్రియుగ్మమూ
ర్ధన్యులు తమ్ము, లీవొ ఘనధర్మపథైకరతుండ; విట్టి నీ
కన్యులు సాటిరారు సవనార్హుడ వౌదువు నీవె ధర్మజా!

## 10 ధర్మరాజు.

చం. అమలచరిత్ర! నీవు బహుళాదరదృష్టినిజేసి యెల్ల భా
గ్యములు మము న్వరించె; నటుగావున, మత్పితురుక్తరాజసూ
యము, నిపుడే నొనర్తును మహాపురుషా! సఫలీకృతాధ్వరో
ద్యమవిభవాప్తు జేయగల దక్షుడ వౌదు, వనుగ్రహింపవే!

## 11 దుర్యోధనుడు.

సీ. ధర్మనిర్మిత మహాప్రాసాద బాహ్యదా
ర్భాగ్యవనాంతరుల్ పాండుసుతులు
కురువంశసత్పథేతర దేవరన్యాయ
భవదూష్యవర్తనుల్ పాండుసుతులు
రాజాధిరాజమార్తాండాఖ్య కురునృప
ప్రణయాల్పవైభవుల్ పాండుసుతులు
అస్మద్గదా దూర ఘస్మరోద్ధత భీమ
బాహ్వాశ్రయస్థితుల్ పాండుసుతులు
ప్రబలవీరాధివీర దుర్భరమహోగ్ర
సంగరాంగణ చాతురీసార ఘోర
భార సర్వస్వదహన సంభావ్యమాన
కౌరవేంద్రులకా కీర్తి కారు లౌట?

## 12 సత్య.

భీమ్‌పలాస్ - త్రితాల్.

చూడచూడ కలికి శోభ యౌాగా
పతులప్రేమలో - ప్రాణమె కాగా ॥ చూడ ॥
జపములకౌనా - తపములకౌనా
ఏపథ మేగిన - ఈ ఫల మౌనా ॥ చూడ ॥



## 13 ద్రౌపది.

ఉ. భామరో! ఎంత బేలవయి పల్కితి వమ్మ, 'త్వదీయభర్తలం
దేమి రచించి ప్రేముడి గణించితి వీ' వని; యిట్టి దెప్పు డే
భామినిగాని, తంత్రముల బొందునె? పొచ్చెములేని యచ్చపుం
బ్రేమయు, సేవయున్ గలుగవే నిజభర్తనురాగవాప్తికిన్.

## 14 శ్రీకృష్ణుడు.

చం. రమణిరో! యాలకింపుము: శిరమ్మున పింఛము, చేత గ్రోవి, పా
దములను గజ్జియల్ కలిగి; తక్కుచు, తారుచు; గోపికాజనౌ
ఘము గికురించుపట్టున, నొకానొకచేతకు నల్క వెన్క పే
మము గడియించు శైశవసమంబగు మత్కృతి నీకు చెల్లదే?

## 15 శ్రీకృష్ణుడు.

తిలంగ్ - త్రితాల్.

నీభక్తి తెలియ - తరమా ॥
ఇంపునింపు ఈ చీర ప్రేలుకా ॥ నీభక్తి ॥
మనమున - భావనా - మరతునా
అనుగతిన్ గూర్పనా
ప్రేమబంధుర మనీషు గానా ॥ నీభక్తి ॥

## 16 ధర్మరాజు.

మ. అరవిందాక్ష! భవత్స్వరూప మిల ప్రత్యక్షంబున న్గాన నె
వ్వరికిం బోలదు; శాస్త్రగోచరుడవై వర్తింతు వీసృష్టిముం
దర; సద్రూపుడవైన నీవలననే, ధాత్రాద్యమర్త్యుల్ జనిం
చిరి; నాపున్నెము మంచిదై యిటులు నిన్ సేవింపగాగల్గితిన్.

17 శిశుపాలుడు.

మ. కులమా, గోత్రమ, యూర, పేర, సభలో కూర్చుండగా నర్హుడా?
కలదా విద్యయు పౌరుషంబు? గుణవిఖ్యాతుండ? ధర్మాత్ముడా?
తలయుఁ గడ్డము పండునట్టివయసా? 'త్రాష్టుండు' గోపాలు నే
ఫల మాసించితొ పూజ సేయుటకు, సంపద్గర్వమా ధర్మజా!

18 భీముడు.

ఉ. పాదముక్రింద వీని నొక ప్రక్క పరుండగఁ బెట్టి, త్రొక్కి, పై
పాదము తాటిమట్టవలె పై కెగలాగుచు జీల్చిచీల్చి, యా
పాదశిరంబుఁ గార మిడి, పావనకృష్ణుని నిందసేయు నీ
క్రోధము దీరెనా యనుచు గ్రుద్దుచు తన్నుచు ప్రాణ మూడ్చనే.

19 శిశుపాలుడు.

సీ. స్నానంబు సలుపు లేజవరాండ్రచీరలు
కాఁ జేసినందుకా పూజ యిపుడు
పుట్టినప్పటినుండి పొరుగిండ్ల వెన్నలు
హరియించినందుకా యర్ఘ్య మిడుట
యాబోతులను బట్టి యార్వంగ నార్వంగ
వధియించినందుకా పాద్య మిడుట
గొల్లపూబోండ్లతో జల్లులాడెడు నేర్పు
గల్గియున్నందుకా కట్న మిడుట;

అంగ లిక చాలు కట్టు పంచాంగ మింక;
పొగడుకొనబోకు, చాలించు మూయు నోరు;
చాల దొకనాల్క శ్రీకృష్ణు సన్నుతింప,
నూరుచీల్కలు చేతు నోరోరి భీష్మ.



20 శ్రీకృష్ణుడు.

సీ. ప్రాగ్జ్యోతిషంబున భగదత్తుపై నేము
పోయిన నీత డన్యాయవృత్తి
నిట బాలవృద్ధుల కెల్ల భయంబుగా
ద్వారకాపురి గాల్చె; వీరు లైన
భోజరాజన్యులు పొలతులతోడ రై
వతకాద్రి క్రీడాభిరతిఁ బ్రమత్తు
లై యున్నవారల నదయుడై వధియించె
దేవాభు డగు వసుదేవు చేయు

నశ్వమేధంబున కభ్యర్చితంబైన
హయము నపహరించి యజ్ఞమునకు
విఘ్న మాచరించె వీ డతిపాపుడై
బభ్రుభార్య తనకు భార్య జేసె.

తే. చేతనయినట్టి యపకృతుల్ చేసినాడు
నన్ను వంచింప నెన్నియో పన్నినాడు
శత్రువుల గూడి సమరంబు సలిపినాడు
కోపగింపను మాయత్త కోరియుంట.

21 భీముడు.

చ. జలముల గట్టిత్రోసిరి, విషం బిడియుండిరి భోజ్యమందు, బా
ముల గఱపించి, రాగఱడి మొత్తిరి తన్నిరి, మోసబుద్ధి పె
క్కులుగ నొనర్చి, రిప్పు డెటు కూరిమి గల్గును ధార్తరాష్ట్రులన్
దలచిన మేను భగ్గుమనదా! తగదా ప్రతికార మగ్రజా!

## 22 ధర్మరాజు.

ఉ. యాగసమాప్తమందలి భయంకరమైన త్రయోదశాబ్దముల్
బాగుగ వెళ్లబుచ్చుటది భావ్యమగున్ మనయట్టివారి కా
వేగము లావహింపని వివేక మొసంగెడు నా సహిష్ణుతా
యోగము బూన లెస్స; యిక నొప్పుగ దాని గ్రహింప నాగదా.

## 23 ప్రభాతగానము.

జేస్‌కార్ - దాద్రా.

మేలుకోవె - కౌరవేశ
రమణా - రిపుహరణా ॥వే ॥మేలు॥
శ్రీలు పలికె వేగు పొలిచె
చిన్నిగాడ్పు లెన్నొ వీచె ॥వే॥ మేలు॥

## 24 ధృతరాష్ట్రుడు.

చం. విదితయశుండు, పాండుపృథివీపతి నా కనుజన్ము డౌట నా
సదయునివీరపుత్రులు, నిజమ్ముగ భ్రాతలు గారె దు
ర్మదరిపుహారులున్ భుజసమానులు; వారల కెగ్గు సేతువే?
పొదుగును గోసి పాల్గుడుచుపోకలఁ బోనగునే సుయోధనా!

## 25 విదురుడు.

ఉ. ఆశలు పెంచు, విద్వేషవిషానలముఁ గలిగించు, భీకరా
వేశము లుత్పదించు, నవివేకమతుల్ మొలిపించు, బాపపుం
బాశముల న్ఘటించు, బలుబాముల నించు, విశిష్టపుణ్యముల్
నాశ మొనర్చు, నిట్టికుహనాగుణజాతము ద్యూత మొప్పునే?



## 26 ధృతరాష్ట్రుడు.

చం. కురుకులవర్ధనుండు, ప్రతికూలమనోగతభావనాధురం
ధరుడు, జనానురంజనవిధానకధానగతానురక్త భా
స్వర సుహృదైకసుందరుడు, భ్రాతృశతాగ్రజు డస్మదీయభా
స్కరనిభు డా సుయోధనుని కాదననేర నొకింత సోదరా!

## 27 ద్రౌపది.

తులసిపాట.

తులసిమాతా - దుఃఖరహితా - హేభూజాతా - లలితా ॥తు॥
పరమపూతా - భాగ్యనేతా - హే భూజాతా - లలితా ॥తు॥
సతిపతిభక్తిశక్తి - ధృతి జూపించితివిగదే
జతపడు పాండుపుత్ర - తతి పీడల బాపగదే
ఖలజనాంత - కామ్యనేతా - హే భూజాతా - లలితా ॥తు॥

## 28 ద్రౌపది.

చం. హృదయము సందడించును, సహింపగరాని దురంతదృశ్యముల్
పొదలు, భయం బగున్, కనులు మూసినయంత నమంగళక్రియల్
గదియు, విరుద్ధముల్ కలుగు కాలముగా స్ఫురియించు; నిట్టిచో
సదమలచిత్త! హస్తిపురిచాయలకుఁ జనుదేర భావ్యమా?

## 29 ధర్మరాజు.

చం. బలమగు రాజ్యసంపదలు బాయునుగాక, నిజానుజుల్ విరో
ధులవశవర్తులై బెగడు దోపగజేతురుగాక, నాదు భా
గ్యలలన పీవనాథయటు లార్తి భరింతువుగాక, క్షాత్రమ
త్కులజుడనై, సుహృత్కులనకుఁ వెనుకాడ నటం చెఱుంగవే.

## 30 భీష్ముడు.

సీ. ఏ వంశవృద్ధి సంభావించి దుర్ఘట
బ్రహ్మచర్యమును చేపట్టినానో
ఏ వంశవిభవ మాశావాప్తిగా నెంచి
కోటిరాజుల కొల్లగొట్టినానో
ఏ వంశ వైరివిద్రావమ్ము దలపెట్టి
ద్రోణాదిఘనుల కేలూనినానో
ఏ వంశకీర్తిలక్ష్మీవిస్తరము గోరి
ధర్మదేవత పూజ దన్పినానో

ఆ మహావంశవిభవవిద్రావలక్ష్మ
లక్కటా! నేడు పతనయోగ్యమ్ము లయ్యె
అంధరాజాజ్ఞ నిటులు రాసైనభ్రాత
రాంతరద్యూతవిప్లవం బరయ నయ్యె.

## 31 భానుమతి.

తే. ఆత్మనాథుడు శకునిసాహాయ్యమునను
ద్యూతమున బాండవేయుల నోంపదలచె
భ్రాతృమధ్యస్థవైర మాపదలమూల
మనుమతి నోసంగ నగునమ్మ! అరయు మమ్మ:

## 32 నారదుడు.

తే. జననమరణాత్మకప్రపంచమున కీవు
కారణుడ వౌచు కానట్లు కానుపింతు
వవని భారావతరణ కార్యాగతాది
పూరుషుని నిన్ను తెలియంగలారె కృష్ణ.



## 33 రుక్మిణి.

తిలకామోద్ జిల్లా - దాద్రా

దయగనవా - దామోదరా
ఓ - నా - హే - సుమనా
అరిగెదవా - ఆర్తావన ॥దయ॥
ప్రాపొసగ నోపవా - ఆకుచేలు - నరయుదువా
పాండుబాంధవా - వినవా - మాధవా
మఱచెదవా - ఓ నా హే సుమనా ॥దయ॥

## 34 ద్రౌపది.

గీ. ఏమి కానున్నదో కదా యీశ్వరేచ్ఛ
గుండియల్ కొట్టుకొనుచుండె మెండుగాను
ఏల యీబాధ లో దేవ! యిలను మాకు
పాలనము సేయగాలేవ వాసుదేవ!

## 35 అర్జునుడు.

సీ. ఎవ్వానివాకిట నిభమదపంకంబు
రాజభూషణ రజోరాజి నడగు
ఎవ్వనిచారిత్ర మెల్లలోకములకు
నొజ్జయై వినయంబు నొఱపు గఱపు
నెవ్వనికడగంట నివ్వటిల్లెడు చూడ్కి
మానితసంపద లీనుచుండు
నెవ్వనిగుణలత లేడు వారాసుల
కడపటికొండపై కలయ బ్రాకు

గీ. నతఁడు భూరిప్రతాప మహాప్రదీప
దూరవిఘటితగర్వాంధకార వైరి
వీర కోటీర మణిఘృణి వేష్టితాంఘ్రి
తలుఁడు ధర్మజుఁ డెల్ల బాధ్యతల గొనడె.

36 ధర్మరాజు.

చం. అనితరధన్యసంపదల కాశ్రయమైన ద్విజత్వ మన్యరా
ఘనగజసింహు, డస్త్రనిధి గాండివి జెంద లభించినట్టి పా
వనతరరూప, పాండవులపత్ని, పునీత, యయోనిజాఖ్య, కృ
ష్ణునిచెలియల్, విశుద్ధగుణశోభిత ద్రౌపది యా పణంబుగా.

37 విదురుఁడు.

చం. సతి, సుకుమార, రాణి, గుణసస్యవివర్ధనపుణ్యభూమి, సం
స్కృతమతి, పుణ్యవర్తన, వశీకృతశౌచవిలాసవల్లి, యా
తతగురుభక్తి, కృష్ణపరతంత్ర, యమూల్యగుణాఢ్య, ద్రౌపదీ
సతి కిల దాస్య మిచ్చిన నృశంసులవంశము నాశ మొందదే.

38 ద్రౌపది.

బహార్ - కీర్వాతాల్.

సహింతురా - దురాగతులు - క్షమింతురా
జాలి బాసినారా - మహామహుల్ సభాస్థలిన్
మడంగిరా - మారు పల్కరారా ॥సహిం॥
దురావేశ దుర్వార దురితమతి - గర్వాంధవృత్తి
ధరాధీశుసతి - నిష్ప్రసక్తి - కేశాళి - పటుగతి
చేబట్టి యీడ్వగా - చలింపరా ॥సహిం॥



39 భీముఁడు.

మ. కురువృద్ధుల్ గురువృద్ధబాంధవు లనేకుల్ చూచుచుండఁగ మదో
ద్ధురుఁడై ద్రౌపది నిట్లు సేసినఖలుఁ దుశ్శాసనుఁ లోకభీ
కరలీలఁ వధియించి, తద్విపులవక్షశ్శైలరక్తౌఘుని
ర్ఝర ముర్వీపతి సూచుచుండ నని నాస్వాదింతు నుగ్రాకృతిఁ.

40 వికర్ణుఁడు.

ఉ. ఎందుకు మీతపంబు, జప మెందుకు, నిష్ఠలు యోగ మెందుకో?
ఎందుకు ధర్మశాస్త్రము లదేపనిగా పఠియించు టార్తిమై?
గుందుచు, ధర్మసంశయము గోరినసాధ్వికి నుత్తరం బిడఁగ
తందరలాడు పండితులతండము లుండిన మండ నేమి యా.

41 కర్ణుఁడు.

మ. వెఱపా, లజ్జయ, మానమా, తగవ, గంభీరప్రలాపంబులా,
పరధర్మార్థవిచారణంబ, సభలా, వాక్యార్థమా, యుద్ధమా?
తరుణీ! భారతదేశగౌరవము దగ్ధంబందని ట్లాడెదే?
కురురాడ్భూమిధవుండె స్వామి యగు నీకు న్మాను యోజింపుమా?

42 భీముఁడు.

మ. కపటద్యూత సమాగతద్రవిణ దుష్కాదంబరీపానమ
త్త పరాధీనత ద్రౌపదిఁ గురువుపై దార్పంగయత్నించు నా
కుపితోత్సంగ మరాతికంఠవిదళత్కోష్ణస్రవద్రక్తస
ల్లపితోగ్రాగ్రగదాభిఘాతముల జీల్కల్ సేతు నే నాజిలో.

## 43 ద్రౌపది.

సీ. అతిఘూర్తకలన మత్పతుల వంచించిన
ఖలులకీర్తులు మంట గలియకున్నె
ఘోరబుద్ధి తలంచి యూరువుల్ చూపిన
వెకలులపెందొడల్ విఱుగకున్నె
అన్యాయముల వించు నా గాదనక నిల్చు
అంధరాజులగుండె లవియకున్నె
పొలతిపుట్టము లొల్చు తులువల సైరించు
ముసలిముూకల త్రుళ్లు ముగియకున్నె
కటకటా నిండుసభలోన కాంత యొకతె
పరుడు తలపట్టి యీడ్వ బొల్పడునె? యూర
ప్రమదినీమానభంగకారకులవంశ
మిల సమూలముగా నశియింపకున్నె.

## 44 ద్రౌపది.

పీలుజిల్లా - ధుమాళి

హే హే ద్వారకవాసా - బాలకృష్ణా - దాసశరణ్యా ॥హే॥
ఈ దీన నీవేళ - యేలీలా - బ్రోచెదవో - కృష్ణా కృష్ణా
హే ద్వారకవాసా ॥హే॥
ఈమానినీ - చీరా - యిటు లొల్వ - కానవుగా
కృష్ణా - కృష్ణా - ద్వారకవాసా ॥హే॥
నా - ఆర్తిన్ - దీర్ప నాథులేరో - మననేరకదా
యమునాథా - దయరాదా - మాన్యగోకుల
కృష్ణా - కృష్ణా - కృష్ణా - ద్వారకవాసా ॥హే॥



## 45 మంగళం.

భైరవి - ఏక్ తాళ్

జయ జయ జయ అజహారహరి శౌరి - మురారీ ॥జ॥
మాయామయాభయ - నయవినయ, భవవిదారి ॥జ॥
పాంచాలీ - ప్రాణపాల - భారతీయ భక్తపాల
పతిత-భరత-ఘనుల-జనుల-ఫలము లొసగు-బహుళరూప ॥జ॥

సంపూర్ణము.


### బెజవాడ సరస్వతీ బుక్ డిపో వారి స్వంత ప్రచురణములు

ఆ. నారాయణదాసుగారిచే రచియింపబడిన హరికథలు.

| | |
|---|---|
| జానకీశపథము | 1-0 |
| రుక్మిణీకల్యాణం | 0-12 |
| మార్కండేయ | 0-12 |
| హరిశ్చంద్రోపాఖ్యానం | 0-12 |
| భీష్మచరిత్ర | 0-8 |
| అంబరీష చరిత్ర | 0-8 |
| గజేంద్రమోక్షం | 0-8 |
| ప్రహ్లాదచరిత్ర | 0-8 |
| పైఎనిమిది పుస్తకములు కలిపి క్యాలికో బైండు | 5-8-0 |

బి. బాలాజీదాసుగారిచే రచియింపబడిన హరికథలు

| | |
|---|---|
| సంగ్రహరామాయణం | 1-0 |
| కుశలవ విజయం | 0-8 |
| గయోపాఖ్యానము | 0-8 |

బి. బా. గారి హరికథలు.

| | |
|---|---|
| జయప్రద లేక పురూరవ | 0-8 |
| త్రిశంకువిజయం | 0-8 |
| నలచరిత్ర | 0-8 |
| సీతాకళ్యాణం | 0-8 |
| రుక్మాంగదచరిత్రము | 0-8 |
| ద్రౌపదీ మానసంరక్షణము | 0-6 |
| దయాకరవిజయం | 0-8 |
| సూరదాసు చరిత్ర | 0-6 |
| పురందరదాసు చరిత్ర | 0-6 |
| కర్ణానందదాయిని (పద్యములు) | 0-6 |
| హరికథేతి హాసమంజరి I | 0-6 |
| డిటో II | 0-6 |
| కుచేలోపాఖ్యానం | 0-6 |
| శశిరేఖాపరిణయము | 0-6 |
| భద్రాచలరామదాసు చరిత్ర | 0-6 |
| అంగద సందేశము | 0-4 |

ఆంధ్రదేశమందు ప్రదర్శింపబడు

నాటకరత్నములు.

| | | |
|---|---|---|
| రంగూన్ రౌడి | సో॥ రా॥ | 1-0 |
| భోజకాళిదాసు | డిటో | 1-0 |
| సతీసక్కుబాయి | డిటో | 0-12 |
| గంగావతరణము | డిటో | 1-0 |
| మహాభక్తవిజయం | డిటో | 1-0 |
| భీష్మబ్రహ్మచారి | డిటో | 1-0 |
| కాలకేతనము | డిటో | 1-0 |
| ప్రతాపరుద్రీయం | డిటో | 1-0 |
| తాజ్ మహల్ | డిటో | 1-0 |
| సంగీతశశిరేఖ | డిటో | 0-12 |
| శ్రీకృష్ణతులాభారం | ము॥ సు | 1-0 |
| పత్నీప్రతాప్ (అనసూయ) | సో॥ అ॥ | 1-0 |
| పాదుకాపట్టాభిషేకం | పా॥ ల॥ | 1-4 |
| రాధాకృష్ణ | డిటో | 0-12 |
| విప్రనారాయణ | డిటో | 1-0 |
| ద్రౌపదివస్త్రాపహరణం | మ॥ అ॥ | 1-0 |
| కృష్ణలీల | డిటో | 1-0 |
| చింతామణి | కా॥ నా॥ | 1-0 |
| మధుసేవ | డిటో | 1-0 |
| రసపుత్రవిజయం | ఇ॥ య॥ | 1-0 |
| రాణాప్రతాప్ సింగు | డిటో | 1-0 |
| చంద్రగుప్త | నం॥ శి॥ | 1-0 |
| రాణాప్రతాప్ | జం॥ శి॥ | 1-0 |
| దుర్గాదాసు | డిటో | 1-4 |
| జయంతజయపాలం | ఆ॥ స॥ | 0-12 |
| బలిబంధనము | చం॥ కే॥ | 1-0 |
| రాధాకృష్ణసాంగ్సు | డిటో | 0-12 |
| తులాభారం సాంగ్సు | చం॥ కే॥ | 0-12 |
| సతీసక్కుబాయిసాంగ్సు | డిటో | 0-12 |
| బుద్ధిమతీవిలాసం | బ॥ ల॥ | 1-0 |
| సత్యహరిశ్చంద్రీయం | డిటో | 1-0 |
| చండిక | ము॥ వేం॥ | 1-0 |
| సంపూర్ణమహాభారతం | పం॥ కె॥ సు॥ | 1-0 |
| కృష్ణలీల | డిటో | 1-4 |
| లవకుశ | డిటో | 1-4 |
| రామదాసు | ధ॥ గో॥ | 1-0 |
| సావిత్రి | శ్రీ॥ స॥ | 1-0 |
| శ్రీరామాంజనేయం | పి॥ చి | 1-0 |
| భక్తకబీర్ | కో॥ స॥ | 0-8 |
| బొబ్బిలియుద్ధం | శ్రీ॥ కృ॥ | 1-0 |
| హరిశ్చంద్ర | సో॥ రా॥ | 1-0 |
| ధరణికోట | డిటో | 1-4 |
| ఆలీబాబా (40 దొంగలు) | డిటో | 0-12 |

చరిత్రాత్మకమైన నవలలు.

| | | |
|---|---|---|
| వనదుర్గము | సో॥ రా॥ | 1-0 |
| తపోవనము | డిటో | 1-0 |
| జపమాలిక | డిటో | 1-0 |
| డిటో | II | 1-0 |
| మానసింగు | గా॥ సూ॥ | 1-0 |
| కిశోరి | | 1-0 |
| వక్రరేఖ | ము॥ స॥ | 1-0 |
| తానీషా | దూ॥ వెం॥ ర॥ | 1-0 |

డిటెక్టివ్ నవలలు.

| | | |
|---|---|---|
| బంగారు బరిణె | I | 1-0 |
| డిటో | II | 1-0 |
| సుడిగాలి | I | 1-0 |
| డిటో | II | 1-0 |

కేట్లాగు ఉచితము!

వలయువారు:—కురుకూరి సుబ్బారావు,

ప్రొప్రయిటరు, సరస్వతీ బుక్ డిపో, బెజవాడ.



శిశుపాలుడు యాదవాంగనలను పిలిపించుట.